# కమిట్‌మెంట్

-పి.పి. వరప్రసాదరావు



**పెళ్ళికి ముందు స్నేహితులు వేరు పెళ్ళయ్యాక స్నేహితులు వేరు కాబోలు!! వాసు నేను ఒకే కంచంలో తిని ఒకే మంచంలో పడుకున్నాం. వీధిబడి దగ్గర్నుంచి ఎం.బి.బి.ఎస్. చదువు దాకా ఇద్దరం కలిసి మెలిసి ఒకే దగ్గర చదువుకున్నాం. ఇక మేమిద్దరం ప్రాణ స్నేహితులమన్న మాట వేరే చెప్పాలా?**

పెళ్లయ్యాక మా స్నేహం తగ్గిందనే చెప్పాలి. ఎవరి బ్రతుకులు వాళ్ళవి అయిపోయాయి. వృత్తి రీత్యా ఇద్దరం వేరు వేరు ఊళ్ళలో స్థిరపడిపోయాం.

వానుకి ఆదర్శాలు, ఆశయాలు సిద్ధాంతాలంటూ కొన్ని ఉన్నాయి. వాటి సరిహద్దుల్లోపల్నే తన బ్రతుకు గడిచిపోవాలని వాడు కోరుకుంటాడు.

చెయ్యాలనుకున్న పనిని ఎంతో దీక్షతో పట్టుదలతో అంకిత భావంతో చేస్తాడు. చిన్ననాటి నుంచి పేదరికంతో ఎదిగిన మనిషి, కష్టపడి పైకొచ్చిన వాడు కావడంతో పేదలకు తన వైద్య సహాయం అందించాలన్నది తన ఆశయం.

నాకు తాతలు, తండ్రులిచ్చిపోయిన ఆస్తులు బాగానే ఉన్నాయి. వానుకి ఆస్తి పాస్తులంటూ ఏవీ మిగల్లేదు. నాకు వృత్తికంటే ప్రవృత్తి జాస్తి. కథలు కవితలు వగైరాలు వ్రాసి వృత్తి కంటే ప్రవృత్తికి దగ్గరై పాపులర్ రచయితగా పిలవబడుతున్న వాణ్ణి నేను.

తనకా వృత్తే సర్వస్వం!!

రెండు నెలల క్రితం హైదరాబాద్ వచ్చి నన్ను కలసి ఊరుకోసారి రమ్మనీ మరీ మరీ పిలిచి వెళ్ళాడు వాడు.

ఎక్కడా.... తీరికుండి ఛస్తేగా..... తెల్లవారి లేచింది మొదలుకొని అర్ధరాత్రి దాటే వరకు నా శక్తి మొత్తం ఈ సాహిత్యానికే ధారపోస్తుంటాను.

అనుకోకుండా వాను వాళ్ళకి ప్రయాణం వచ్చి పడింది. అక్కడ ఓ సాహితీ సమాఖ్య వారం రోజుల పాటు భారీ ఎత్తున సదస్సులు జరుపుతోంది. రాష్ట్రం నలుమూలల నుండి ప్రముఖ రచయితలు, వక్తలు, విమర్శకులు వస్తున్నారు. అందులో భాగంగానే నాకూ ఆహ్వానం అందింది.

సాహిత్యానికి కమిట్‌మెంట్ ఉండాలా వద్దా!! అనే విషయమై నేనో ప్రగతి పాఠం చదవాలి. రాను పోను ప్రయాణ ఖర్చులు, భత్యాలు, నా వాక్ శక్తిని వాడుకొన్నందుకు కొంత మొత్తం వాళ్ళు నాకు ముట్టచెప్తారు.

నరే ఎలాగూ సెమినార్ కోసం వెళ్తున్నాను గదా అదయ్యాక వానుని తప్పకుండా కలిసి రావాలని మనస్సులో దృఢంగా నిర్ణయించుకొన్నాను. సెమినార్ బాగా జరిగింది. నాకు తోచిన కనిపించిన వన్నీ వేదిక నెక్కి వినిపించాను. కొందరు చాలా బావుందన్నారు. కొందరు దంచేశానన్నారు. కొందరు అద్భుతం లాంటి పడికట్టు పదాలతో పొగిడేశారు.

కాని కమిట్‌మెంట్ అనే విషయం మాట్లాడేది కాదని నాలోని మనసుకి బుద్ధిగా బాగా తెలుసు.

అక్కడి నిర్వాహకులలో ఒకాయన్ని ప్రక్కకు పిలిచి నాకు రావలసిన మొత్తం తెప్పించుకొని అందరి దగ్గర వీడ్కోలు తీసుకుని బయల్దేరాను.

రోడ్డు మీదకు వచ్చి రిక్షా పిలిచి వాసు అడ్రస్ చెప్పి రిక్షా ఎక్కి కూర్చున్నాను.

ఒక్కసారిగా వాసు గురించిన జ్ఞాపకాలెన్నో చుట్టుముట్టాయి. వాడు నేను కలిసి చేసిన తప్పొప్పుల చిట్టా అంతా ఒక్కసారిగా కళ్ళముందు కదలాడింది. మనసు లోతుల్లో వాడితో పంచుకొన్న మధురమైన స్మృతులు తియ్యగా ఊరసాగాయి.

బాధ్యతలనే కొలిమిలో తన వ్యక్తిత్వాన్ని నిగారించుకొన్న మనిషి వాసు. తన ఆలోచనలకు వ్యతిరేకంగా నేనయినా సరే చిన్నపని చేసినా తెగ బాధ పడిపోయేవాడు. జీవితమంటే వాడికో పోరాటంలా ఉండేది.

ఆలోచనల నుంచి తేరుకోక ముందే రిక్షా ఆగింది. దిగి అయిదు రూపాయల నోటొకటి రిక్షావాని చేతికిచ్చి, లోపలికి నడిచి విజిటింగ్ కార్డ్ పంపాను.

విజిటింగ్ కార్డ్ అందుకున్న వాసు చేస్తున్న పనులన్నీ ఆపి ఎదురొచ్చి పలకరించాడు. నడుస్తూనే 'ప్రయాణం బాగా జరిగిందా?'' ''మామీద దయకలిగిందే'' లాంటి వాక్య ప్రయోగం చేస్తూ లోపలికి తీసుకెళ్ళాడు.

'నారాయణ సార్‌కి మంచినీళ్ళు పట్టుకురా' అన్నాడు. మళ్ళీ మధ్యలోనే ఏదో గుర్తొచ్చిన వాడిలా నాకేసి చూసి 'కూల్‌డ్రింక్ తీసుకుంటావా?' అనడిగాడు.

'మంచినీళ్ళు చాల్లే, తర్వాత ఇంటికి వెళ్ళి భోంచేద్దాం' అన్నాన్నేను ఎండలో వచ్చిన బడలిక తీర్చుకుంటూ.

అరె! ఇంకా భోంచెయ్యలేదా' అంటీనే గోడగడియారం .కేసి చూశాడు వాసు. మధ్యాహ్నం రెండు గంటలు దాటుతోంది.

తనింట భోంచేసేందుకు ఎవరైనా వస్తే దానికి ఎంత .గానో ఆనందపడిపోయే రకం, మనస్తత్వం వాసుది. నేనా విషయం ఇంకా గుర్తుంచుకునే ఉన్నానా అన్నట్లు నా వేపు ఆశ్చర్యంగా చూసి కనుబొమ లెగరేశాడు.

మంచినీళ్ళు తియ్యగా వాసు స్నేహితానికి మల్లే కడుపులోకి జారిపోయాయి. 'నారాయణా, మిగిలిన విషయాలు నువు చూసుకో..... నేనింటిదాకా వెళ్ళొస్తాను...... అంతగా అవసరమైతే ఇంటికి ఎవర్నయినా పంపు' అన్న వాసు మాటలతో లేచి నిలబడ్డాన్నేను.

బయటికొచ్చి నించున్నాం.

ఎవరికోసం? అన్నాన్నేను వాసు ఎవరికోసమో దిక్కులు చూడ్డం గమనించి. 'రిక్షా కోసం చూస్తున్నాను... పోనీ నడిచేద్దామా!' అనడిగాడు నావేపు చూస్తూ. 'ఎంట్రా ఓ వెహికల్ తీస్కోకూడదూ... ఇన్నేళ్ళుగా ప్రాక్టీస్ చేస్తున్నావు, ఇంకా మూడు చక్రాల రిక్షాలతోను రెండు కాళ్ళ వాహనాలతోను గడుపుతున్నావా?' వాసు దానికేం మాట్లాడలేదు.

అంటే వీడింకా కమిట్‌మెంట్స్ వదులుకోలేదన్న మాట అంటూ మనసులో అనుకొని పైకి మటుకు ఊర్కుండిపోయాను.

పైన ఎండ నిప్పులు కురిపిస్తోంది.

ఒకటీ అరా రిక్షాలుమాత్రమే వస్తున్నాయా దారిలో.వచ్చిన రిక్షాలలో నగం మంది బాడుగ కొచ్చేందుకు సిద్ధపడకుండా నంపాధించుకొంది చాలు లెమ్మన్న తరహాలో వెళ్ళిపోతున్నారు.

వస్తానని వచ్చిన రిక్షాల దగ్గర వాసుకి బేరం కుదరడం లేదు.

రెండు మూడు రిక్షాలు వెళ్ళేక చివరికో రిక్షావాడు మూడు రూపాయలడిగాడు. వాసు ఇందాకట్నుంచి ఇస్తానంటున్నదీ అదేకావడంతో బేరం లేకుండా రిక్షా ఎక్కి కూర్చున్నాం.

నాకు ఆకలి దంచెయ్య సాగింది. నన్నగా కాళ్ళు వణకసాగాయి.

రిక్షా ఎక్కక నోర విప్పాడు వాసు. నేను వచ్చిన కారణాలు నా విశేషాలు తన విశేషాలు క్లుప్తంగాకూడా పూర్తి కాకముందే వాసు వాళ్ళ ఇల్లొచ్చేసింది.

ఇద్దరం రిక్షా దిగాం.

రిక్షా బాడుగ నేనుఇవ్వడం అనేవిషయం వాసుకి ఇచ్చగించకపోవచ్చు. వాడి మనస్తత్వంలో నాకు తెలియని కోణం ఏముంది? అందుకే నేనా ప్రయత్నం చెయ్యలేదు. రిక్షా దిగి వాసు కోసం ఎదురు చూస్తూ నించున్నాను.

జేబులోంచి అయిదు రూపాయల నోటు ఒకటి తీసి రిక్షా వాని చేతిలో పెట్టాడు వాసు, తిరిగి చిల్లరకోసం ఎదురుచూస్తూ.

నోటందుకున్న రిక్షావాడు 'ఏంటి బాబూ?' అన్నాడు ప్రశ్నార్ధకంగామొహం పెట్టి.

ఏమిటి? వాసు కారణం అడిగాడు.

'ఏందయ్యా! మాట్లాడే రేటొకటి ఇచ్చే రేటొకటా' అంటూ రిక్షావాడు అయిదు రూపాయల నోటు తీసి వాసు చేతిలో పెట్టబొయ్యాడు.

'నువ్వడిగింది మూడు రూపాయలే కదా' మా ఇద్దరి



అదీ సంగతి

"ఏమయ్యా! నీ హొటల్‌కు నష్టం వచ్చిందని వేరేచోటికి మార్చావట కదా! ఎక్కడికి మార్చావు?" అడిగాడు ఒకతను.

"బ్యూటీ పార్లర్ ఎదురుగా పెట్టానిప్పుడు" చెప్పాడు హొటల్ ప్రొప్రైయిటర్.

వి. జోసెఫ్ [చాబోలి]

నోట్లోంచి అదేమాట ఒక్కసారిగా వెళ్ళి రిక్షావాణ్ని తాకింది.

'భలే వాళ్ళు కదయ్యా, ఇంతదూరానికి మూడు రూపాయలకి ఎవడొస్తాడు?... నేనడిగింది ఏడు రూపాయలు' అంటూ రిక్షావాడు కుండబద్దలు కొట్టినట్లు నూరుశాతం అబద్దమాడేశాడు.

వాడి తెలివికి నా బుర్ర గిర్రున తిరిగిపోయింది.

'మూడు - ఏడు' అనేరెండు మాటల మధ్యప్రాసని వాడెంత మోసానికి వాడుకొన్నాడు. నాకో ప్రక్కన పొరపాటున ఏడు రూపాయల్ని మూడు రూపాయలుగా విన్నానేమో అనే అనుమానం ఉంది కాని ఇద్దరం ఒకేసారిగా పొరపడగలమా!!

చెవులు అపుడపుడు మోసం చెయ్యొచ్చుకాని ఇక్కడ మటుకు మేం విన్నది మూడు రూపాయలే...

వాసు అంత సులభంగావాణ్ని వదిలెయ్యడు. రిక్షావాడు నేనడిగింది ఏడు రూపాయలేనంటున్నాడు. గొడవకి దారిన పొయ్యే నలుగురు పోగయ్యారు. ఒకాయన సావధానంగా స్టోరీ మొత్తం మొదట్నుంచి తవ్వుతున్నాడు.

మరింత మందిని పోగు చెయ్యక ముందేవాడికి ఏడు రూపాయలు ఇచ్చి పంపెయ్యడమే మంచిదనిపించింది నాకు.కానిఇక్కడ ఇపుడు వాసు మాటని కాదనడం అంతసులభమైన విషయం కాదు.

వాసు రిక్షావానితోగొడవ వడ్తూనే ఉన్నాడు. అప్పటికి వాసు మొహంలో విసుగు, కోపం, అసహ్యం, ఏవగింపు అన్నీవచ్చి చేరాయి.

వాడడిగింది ఏడు రూపాయలను కుందామన్నా అన్సలు బేరం కుదరక తిరిగెళ్ళిన రిక్షాల వాళ్ళు కూడా అయిదు రూపాయలకి మించి అడగలేదు.

చిలికి చిలికి గాలివానయ్యే నమయంలో మరో రెండు రూపాయలు అయిదు రూపాయల నోటుతో కలపి రిక్షావాని చేతిలో పెట్టి వాడిమొహం మీద ఉమ్మేసినట్లు చూసి వాసుని అక్కణ్నుంచి కదిలించాను.

ఆ నంఘటనతో వాసు మనను చెడిపోయింది.

రిక్షావాడు తిరిగి వెళ్తున్నంతసేపూ ఆ రిక్షానే చూస్తూ ఒకలాంటి షాక్‌లో ఉండిపోయాడు వాసు.

క్షణంలో గోడకతుక్కుపోయే సున్నంలాంటి అబద్ధమొకటి పారేసి మూడు రూపాయలన్నది ఏడు రూపాయలుగా ధైర్యంగా అందరి నమక్షంలో దోచుకెళ్ళిపోయిన రిక్షావాడు వాసు ఆలోచనల్నుంచి ఎప్పటికి దూరమవుతా డో?

ఇంకా సంగతి వదిలెయ్యమన్నానేగాని వాడు వదలడు. వదిలేసే వాడయితే రెండు చేతులా సంపాదించగలిగిన డాక్టర్‌గా ఉండి నీతి నిజాయితీ మానవత్వం కరుణ అంటూ ఇలాపైనకు పైసా లెక్కలేసుకొనే స్థితిలో ఉండేవాడు కాదు వాసు.

వృత్తి రీత్యా వాసుకున్న ప్రతిభ నాకుంటే ఇంకే ఇప్పుడు నేనీ సాహిత్యం ద్వారా సంపాదిస్తున్నదానికంటే రెట్టింపుగా సంపాదించేవాణ్ణి.

'నువు మటుకే మడిగట్టుకొని ఎందుకుండాలి?' అని నేనెన్నోసార్లు వాసుకి హితబోధ చేశాను కూడా. అయినా సరే అతని దారి అతనిదే.

భుజం మీద చెయ్యేసి వాకిలి దాకా నడిపించుకెళ్లాను వాసుని.

యాంత్రికంగా కాలింగ్‌బెల్ మోగించాడు వాసు. లోపల్నుంచి ఎవరో ఒకరు తలుపు తీసేలోగానే అసహనంగా మరోసారి తలుపు దబదబా తట్టాడు. ఎవరిదో అడుగుల చప్పుడు దగ్గరై మరో క్షణంలో తలుపు తెర్చుకోబోతోందనగా 'సరళా' అంటూ గొంతు చించుకొని అరిచాడు.

ఇవన్నీ రిక్షావాడు ఇచ్చి వెళ్ళిన ఆలోచనా శరపరంపరలే.

ఆ క్షణంలో వాడి ఆలోచనలన్నీ క్రోడీకరిస్తే

ధనవంతుడు ఇంకా ధనవంతుడవుతున్నాడు పేదవాడు మరీ పేదవాడయిపోతున్నాడు ఇంకా ఎన్నాళ్ళీ అంతరాలు? ఇంకా ఎన్నాళ్ళీ అన్యాయం? అంటూ ఎలుగెత్తి అరిచే పేదవాళ్ళే... ఆ పేదవాళ్ళలో ఒకడైన రిక్షావాడే... ఇంత సులభంగా ఇంత ధైర్యంగా అన్యాయానికి మోసానికి తయారైపోవడం.... ఇలా అయితే ఈ అంతరాలు ఎప్పటికి సమసిపోతాయి... ఈ దేశం ఎలా బాగుపడ్తుంది అనేది వాసు సమస్య కావచ్చు.

నాలాంటి వాళ్ళకి మటుకు ఈ సంఘటన ఓ పదినిముషాల గొడవ ఓ నాల్గు రూపాయల నష్టం మాత్రమే. ఇంకా వీలయితే ఓ కథకి ప్లాటు.

ఆదుర్దాగా తలుపు తీసిన వాసు భార్య సరళ ఆశ్చర్యపోయింది నన్ను చూసి. నవ్వుతూ లోపలికి పిలిచి కుశల ప్రశ్నలు వేసింది.

నేను వచ్చిన కారణాలు చెప్పి, మీ అందరికీ కన్పించి పోదామని వచ్చానమ్మా !' అన్నాను.

'మీరెపుడూ పేపర్లలోను మేగజైన్లలోను మాకు కన్పిస్తూనే ఉంటారన్నయ్యా' అంది వాసు భార్య చమత్కారంగా.

'పిల్లలెక్కడమ్మా' అన్న నాప్రశ్నకి -

ఆదుగోపాప.. పది చదువుతోంది... పేరు రజని. వాళ్ళ నాన్న సైకిల్ కొనివ్వలేదని ఉదయం నుంచీ గొడవ..' అంటూ వాళ్ళ పాపని పిలిచి 'రైటర్ అంకుల్ రాజూ' అంటూ నా వక్కన కూర్చోపెట్టింది.

ఆదివారం కావడంతో వాసు పిల్లల్ని చూసే అవకాశం కలిగింది.

అచ్చం వాసులాగే అనిపించిందా అమ్మాయి నాకళ్ళకి. ఎప్పుడో చిన్నపిల్లలుగా చూడడమే గాని తర్వాత ఉత్తరాల్లో మాట్లాడుకోవడమే గాని వాసుగాడి పిల్లల్ని ముఖాముఖి కలవడం అదే.

దగ్గరగా తీసుకుని 'ఏమ్మా సైకిల్ కావాలా' అనడిగాను.

'అంకుల్ స్కూల్ చాలా దూరం. సెవెంత్ పాసయినప్పుట్నుంచి నాన్న సైకిల్ తీసిస్తానంటూనే ఉన్నారు' అందాపాప బుంగమూతి పెడ్తూ.

వెంటనే లూనా మీద స్కూల్ కెళ్ళొచ్చే నా కూతురు కళ్ళ ముందు కదలాడింది. ఎంత విచిత్రం ! !

చదువులో తేడా లేదు. ప్రతిభలో నేనే ఓ పాలు తక్కువ. ఒకడి కూతురికి లూనా - ఒకడు తన కూతురికి సైకిల్ కొనివ్వలేకపోతున్నాడు... ఇద్దరి నాన్నలూ డాక్టర్లే !

'ఏరా వెయ్యి రూపాయల సైకిల్ మూడు సంవత్సరాల్నుంచి కొనిస్తున్నావా' అనడిగాను పాపని బుజ్జగిస్తూ వాసు వైపు తిరిగి.

అప్పటికే వంటి మీది బట్టలు ఒక్కొక్కటి రిక్షావాడి మీది కోపంతో తెగపీకేసి పంచె కట్టుకున్నాడు. నా మాట విననట్లే ఉండిపోయి మరో పంచె ఒకటి తెప్పించి 'బట్టలు మార్చుకో' అన్నాడు. ఆ మాట 'నువ్వు నోర్మూసుకోరా' అన్నట్లే అన్పించింది నాకు.

మరో రెండు మూడు మాటల్తో ఆ పాపని సైకిల్ ట్రాక్ నుంచి పక్కకి తప్పించేసి బట్టలు మార్చుకుందుకు వెళ్లాను.

బాత్‌రూమ్ కెళ్ళి తిరిగొచ్చి భోజనం దగ్గర కూర్చునే వేళకి వాసు కొడుకు కాబోలు బాగా మాసినబట్టల్తో వచ్చాడు. ఎర్రగా బొద్దుగా పది పన్నెండేళ్ళ వయసుండొచ్చు ఆ పిల్లాడికి.

'చిన్నా' అన్న వాసు పిలుపుకి భయం భయంగా వచ్చాడు' అమ్మ చెప్పిన లెస్సన్స్ అన్నీ వచ్చేశాయిరా?' వాసు ప్రశ్నకి వచ్చాయన్నట్లు తలూపాడు వాడి కొడుకు.

'అవి నేర్చుకోకు. వెధవ వన్లతో వీధులెంట తిరుగు. ఏమిటీ అవతారం?' అంటూ మందలించి 'సుపుత్రుడు' అంటూ అంకుల్ రా. రైటర్ అంకుల్ అన్నాడు నావైపు చూపిస్తూ.

అప్పటికి కొంచెం శాంతించాడు వాసు.

వాసు కొడుకు 'గుడ్‌మార్నింగ్ అంకుల్' అని విష్ చేసేసి అంత భయంగాను వెళ్ళిపోయాడు.

నా కోసం ప్రత్యేకంగా వంటకాలు తయారవుతున్న వాసన ముక్కుపుటాలకి తగిలి ఆకలిని మరింత పెంచింది.

ఈలోగా కూతుర్ని పిలిచి దగ్గరకు తీసుకుని 'అలగకురా అమ్మడూ.. సైకిల్ త్వరలోనే తీసిస్తాగా' అంటూ బుజ్జగించాడు వాసు. ఆ తండ్రీ కూతుళ్ళ ఆప్యాయత చూశాక నా కళ్ళెందుకో చెమ్మగిల్లాయి.

ముగ్గురి గిన్నెల్లోనూ భోజనం వడ్డనయింది. కరకరలాడ్తోన్న ఆకలి నన్ను విజృంభించమంటోంది.

'పాపా ... రైటర్ అంకుల్ వస్తే ఇంటర్వ్యూ చేస్తానన్నావుగా' తన కూతురి కేసి చూసి నవ్వాడు వాసు.

భోం చేశాక 'తిందాం' నాన్నా అంది వాసు కూతురు. తల్లిదండ్రుల్ని మించిన చమత్కారి లాగుంది.

మధ్యలో సరళ కల్పించుకొని 'మీరు భోం చెయ్యండన్నయ్యా' అంటూ ఒకటి తర్వాత ఒకటిగా తను చేసినవన్నీ వళ్ళెం నిండా నింపింది.

'ఉదయం కూడా టిఫిన్ - చెయ్యకుండానే వెళ్ళారు ..... ఇప్పుడయినా మీరు రాబట్టి త్వరగా వచ్చారన్నయ్యా' అంటూ తన కష్టాలు చెప్పడం మొదలు పెట్టిందామె.



**గొడవ**

పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చెయడానికి వెళ్ళాడు పార్వతీశం

"సార్! రెండు రోజుల నుంచి ఓ ఆగంతకుడు ఫోన్ చేసి నన్ను చంపేస్తానని బెదిరిస్తున్నాడు" చెప్పాడు పార్వతీశం.

"దీనికి కేస్ పెట్టాలా? ఫోన్ కనెక్షన్ తీసేయ్యవయ్యా!" చెప్పాడు ఇన్‌స్పెక్టర్.

వి. జోసెఫ్ [దాబోలి]

రెండు ముద్దలు కడుపులోకి దిగాయో లేదో కాలింగ్ బెల్ మోగింది.

వెళ్ళి తలుపు తీసిన వాసు భార్య అక్కడే నించుని ఎవరితోనో మాట్లాడ్తూ ఉండిపోయింది.

'సరళ ఎవరు?' అన్న వాసు ప్రశ్నకి 'నారాయణ' అంటూ విన్పించీ విన్పించకుండా సమాధానమిచ్చిందామె.

అంతే నోట్లో పెట్టుకుంటున్న అన్నం ముద్దని కంచంలోకి జారేసి 'లోపలికి పంపు' అన్నాడు వాసు.

రొప్పుతూ రోస్తూ నారాయణ లోపలకొచ్చాడు. వస్తూనే 'ఏక్సిడెంటయ్యింది సార్ ... మన హాస్పిటల్ ముందే' ఇంకేదో చెప్పబోయిన నారాయణని మరి మాట్లాడనివ్వలేదు వాసు.

అర్థాంతరంగా చెయ్యి కడిగేసుకుని ఓ గ్లాసు నీళ్ళు త్రాగి నన్ను భోం చేసి మాట్లాడ్తుండమని చెప్పి క్షణాల మీద వెళ్ళిపోయాడు వాసు నారాయణతో పాటుగా.

వాసు భార్య మొఖం పాలిపోయింది.

అప్పటికి ఇప్పటికి ఎప్పటికీ మారని వాడి ప్రవర్తన నాకు వింతగా తోచింది. వాసు భార్య బాధపడడం కూడా గమనించాన్నేను.

భోజనం అయిందనిపించి వాసు భార్యతోను పిల్లలతోను కొంచెం సేపు మాట్లాడాను. ఆ పిల్లలెంతో ఆనంద పడ్డారు గాని సరళ మటుకు తన కష్టాలన్నీ మళ్ళీ నెమరేసుకొంది.

వాళ్ళ దగ్గర శెలవు తీసుకుని హాస్పిటల్‌కి బయల్దేరాను. నేను వెళ్ళేసరికి పేషంట్స్‌ని చూస్తున్నాడు వాసు. మధ్యలో నేను చెప్తున్న వాటికి ఊఁ కొడుతూ ఉండిపోయాడు.

'ఏమిట్రా ఇది ... నువ్వు నీ భార్య పిల్లలు ఆ అద్దె కొంప ... ఏమిట్రా ఇది? నీ వాళ్ళ కోసమైనా ఆ కమిట్‌మెంట్‌లో కాస్త సడలింపు ఇచ్చుకోకూడదంట్రా' అన్నాను మందలిస్తున్నట్లుగా.

విని ఊర్కుండిపోయాడు వాసు.

'సార్ ... హెడ్ ఇంజురీ, పేషంట్‌కి స్పృహ వచ్చింది' నారాయణ మాటల్తో కుర్చీలోంచి లేచాడు వాసు. 'ఇక నేను వెళ్ళొస్తాను' అన్నాను లేచి నించుంటూ.

వాసు దగ్గర్నుంచి సమాధానం లేదు.

ఇద్దరం ఆ తల పగిలిన పేషంట్ గదివేపు బయల్దేరాం.

'ఎలా ఉంది నీ రైటింగ్ ప్రొఫెషన్' అనడిగాడు నేను క్షణంలోనే వచ్చినట్లు.

'దానికేంలే' అన్నాను నిర్లిప్తంగా.

వార్డ్ తలుపు తీశాడు నారాయణ. వాసుతో పాటు నేనూ లోపలికి నడిచాను. ఏక్సిడెంట్ ఎలా జరిగిందీ ఎందుకు జరిగిందీ మొదలైన వివరాలు రాబడ్తున్నాడు వాసు.

నేను మటుకు వాసు గురించే ఆలోచిస్తూ ఉండిపోయాను.

ఇంతలో ఆ పేషంట్ మాటలతో ఈ లోకంలోకి వచ్చి పడ్డాన్నేను. ఏదో అనుమానం రాగా కొంచెం దగ్గరగా వెళ్ళి చూశాను.

నా చేత్తో నేనే చెంప ఛెళ్ళుమనిపించుకొన్నట్లనిపించింది.

తల పగిలిన స్థితిలో మంచం మీద ఉంది - మధ్యాహ్నం ఏడు రూపాయల. వివాదం సృష్టించిన రిక్షావాడు....

ఏమీ ఎరగనట్లే ట్రీట్ చేస్తున్నాడు వాసు .....

వీడెవడో తెలిసే వైద్యం చేస్తున్నారా అన్నట్లు వాసు మొహంలోకి చూశాను. తెలుసన్నట్లుగా సైగ చేసి మళ్ళీ నిశ్శబ్దంగా ఉండిపోయాడు వాసు.

తన చేతితో తన కన్నే పొడుచుకోవడం అంటే ఇదే కదూ!! అనిపించింది నాకు వాసు ప్రవర్తన చూశాక.

ఏరా! మధ్యాహ్నం మాట్లాడింది మూడు రూపాయలకా? ఏడు రూపాయలకా? అన్నాను రిక్షావాణ్ని గద్దించినట్లుగా. ఊహించని నా ప్రశ్నకి వాసు అడ్డం తగిలాడు.

అక్కణ్నుంచి నన్ను కదిలించి తీసుకొచ్చేశాడు వాసు.

రాబోయే ముందు రిక్షావాని కళ్ళెంట నీళ్ళు కారి పీక్కుపోయిన దవడల మీద మొలిచిన తెలుపు నలుపు గడ్డాన్ని తడవడం చూశాన్నేను. నేనొచ్చేస్తుంటే వాడు చేతులెత్తి నమస్కరించాడు.

ఆ నమస్కారం ఎవరికో? నాకా? వాసుకా?

కొన్ని క్షణాలకి వాసు మీద నాకు కలిగిన అసహ్యం స్థానంలో మళ్ళీ ఎప్పట్లానే ఆప్యాయత చోటు చేసుకొంది.

'వెళ్ళొస్తానా ... నువు బాధపడితే బాధ పడ్డావు .... భార్యా బిడ్డల్ని మటుకు అతిగా బాధ పెట్టకు' అంత మేరకే మాట్లాడగలిగాను.

కళ్ళతోనే వీడ్కోలు చెప్పి బయటకు కదిలాను.

కొందరు ఏ బాధా లేకుండా ఏ చీకు చింత లేకుండా అడుగు తీసి అడుగు పెట్టకుండా ఏదో ఓ మార్గాన అవలీలగా సంపాయించేసి హాయిగా నిద్రపోయే వాళ్ళయితే —

మరి కొందరు ఈ మొదటి రకం వాళ్ళు చేసిన తప్పుల్ని తమ జీవితాలతో సరిదిద్దుతూ సమసమాజ స్థాపన కోసం సభ్య సమాజ రక్షణ కోసం సైనికుల్లా పాటు బడ్తుంటారు.

ఈ రెండో రకం కోవలా వ్యక్తులు మనిషి అనే వాడికి మానవత్వం అనే కమిట్‌మెంట్ తప్పకుండా ఉండి తీరాలంటారు —

వీళ్ళలో వాసు ఒకడు.

ఇప్పుడు నాకు 'సాహిత్యానికి కమిట్‌మెంట్ ఉండాలా వద్దా?' అనే అంశం మీద ఉదయం నేను చేసిన ప్రసంగం అర్థంలేని విషయంగా అన్పిస్తోంది.

వృత్తికి ప్రవృత్తికి కమిట్‌మెంటేమిటి? మనిషనేవాడికి మానవత్వమనే కమిట్‌మెంట్ ఉంటే చాలదూ —